

# నవభూమి

జిల్లా అనుబంధం

24 ఆగస్టు,2025 ఆదివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# కానరాని యూరియా

- ఆందోళనల్లో అన్నదాతలు
- ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు
- యూరియా నిల్వలు లేవంటున్న అధికారులు



**ఖమ్మం-కొత్తగూడెం-నవభూమిబ్యూరో**

సాధారణంగా వేసవి సీజన్‌లోనే జిల్లా కేంద్రం ఖమ్మంలోని గోడౌన్‌లు బఫర్‌స్టాక్‌తో నిండిపోతుంటాయి. జూన్ నెల నాటికి ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉంటాయి. ఆగస్టు నెల వచ్చిందంటే చాలు 30-35 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో బఫర్‌స్టాక్ రూపంలో ఉంటుంది. అలాంటి ప్రస్తుతం రికార్డుస్థాయిలో పడిపోయి కేవలం 100 మెట్రిక్ టన్నులకు చేరింది. ఒకటి రెండురోజుల్లో జిల్లావ్యాప్తంగా అన్ని వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో సైతం పూర్తిగా నిల్వలు పడిపోయే పరిస్థితికి చేరింది. శనివారం నాటికి జిల్లావ్యాప్తంగా ఐదు మండలాల పరిధిలోని సొసైటీలో ఎరువుల నిల్వలు లేకుండాపోయాయి.

దీంతో రైతుల నుంచి తీవ్ర ఆగ్రావేశాలు రేకెత్తాయి. ఒక్కటి కాదు.. రెండు కాదు పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు యూరియా కోసం ఇంత అవస్థ పడలేదని రైతులు వాపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎరువుల కోసం పడిన బాధలను తిరిగి కాంగ్రెస్ సర్కార్ మరోమారు రైతులకు తెచ్చిపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి రెండ్రోజుల్లో ఉత్తరప్రదేశ్ నుంచి రైల్వే వ్యాగన్ ద్వారా యూరియా నిల్వలు రావచ్చని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. సొసైటీల్లో యూరియా నిల్వలు అడుగంటుతున్నా ప్రైవేట్ డీలర్ల వద్ద రెండింతలు ఎలా ఉంటున్నాయని సొసైటీల వద్దకు వచ్చిన రైతులు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఏదిఏమైనా ఒకటీ రెండ్రోజుల్లో వ్యాగన్ జిల్లాకు రాకపోతే వ్యవసాయం రంగంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు.

జిల్లా వ్యవసాయశాఖ అధికారుల గణాంకాల ప్రకారం ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 238 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉండగా, ప్రైవేట్‌డీలర్ల వద్ద కేవలం 392 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. ఖమ్మంరూరల్, ఖమ్మంఅర్బన్, కొణిజర్ల సింగరేణి మండలాల పరిధిలోని సొసైటీల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. మండలాల వారీగా పరిశీలిస్తే బోనకల్లు మండలంలో 12 మెట్రిక్ టన్నులు, చింతకానిలో 41 టన్నులు, ఏన్కూరులో 72 క్వింటాళ్లు, కల్లూరులో 45 క్వింటాళ్లు, కామేపల్లిలో 11 టన్నులు,

కూసుమంచిలో 2 టన్నులు, మధిరలో 57 టన్నులు, ముదిగొండలో 25 టన్నులు, నేలకొండపల్లిలో 3 టన్నులు, పెనుబల్లిలో 6 టన్నులు, రఘునాథపాలెంలో 4 టన్నులు, సత్తుపల్లిలో 27 క్వింటాళ్లు, తల్లాడలో 4 టన్నులు, తిరుమలాయపాలెంలో 145 క్వింటాళ్లు, వేంసూరులో 2 టన్నులు, వైరాలో 22 టన్నులు, ఎర్రుపాలెం మండలంలో 43 టన్నుల చొప్పున యూరియా నిల్వలు ఉన్నాయి. ఆదివారం నాటికి ఇంచుమించు అన్ని మండలాల్లో యూరియా నిల్వలు అడుగంటే ప్రమాదం ఉంది. ప్రైవేట్ డీలర్లకు సంబంధించి ఆయా మండలాల్లో 392 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది.

ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో విచిత్ర పరిస్థితి కనిపిస్తున్నది. జిల్లా వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారుల గణాంకాల ప్రకారం ప్రతి ఏటా ఆగస్టు నెలలో 30వేల నుంచి 35వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉండాలి. కానీ ప్రస్తుతం రికార్డుస్థాయిలో యూరియా నిల్వలు పడిపోయి శనివారం నాటికీ కేవలం 100 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. సీఆర్‌పీ కోటాకు సంబంధించి మరో 150 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ నుంచి ప్రత్యేక 2600 మెట్రిక్ టన్నుల నిల్వలతో గూడ్స్ వస్తుందని అధికారులు తెలుపుతున్నారు. అది సైతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు 13 వందల మెట్రిక్ టన్నులు కాగా, ఉమ్మడి ఖమ్మంజిల్లాకు మరో 13వందల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉంది. అయితే వ్యాగన్ రాకకు సంబంధించి కచ్చితమైన సమాచారం లేదు.



## దేశానికి ప్రజా ఉద్యమకారులను

# అందించిన సురవరం

- విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి
- సురవరం ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఘన నివాళి



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమనాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని, అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప మరొక సైద్ధాంతిక సిద్ధాంతేమేది సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణాంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.



ఖమ్మం జిల్లావ్యాప్తంగా 'మిషన్ భగీరథ' పథకంలో పనిచేస్తున్న కార్మికులు పెండింగ్ వేతనాల కోసం శనివారం సమ్మెకు దిగారు. హెడ్‌వర్క్‌ల వద్ద నీటి సరఫరాను బంద్ చేయడంతో ప్రజలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. జిల్లావ్యాప్తంగా **600**మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

# సురవరం మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

### సిపిఐ గుండాల మండల కార్యదర్శి వగబోగ బోయినా రమేష్



**గుండాల ఆగస్టు 23 నవభూమి:** సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ గుండాల మండల కార్యదర్శి వగబోయినా రమేష్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక గుండాల మండలంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బచ్చాల రామయ్య, గడ్డం శ్రీనివాస్, గంగాధరి రాజయ్య, రమేష్, చందు, రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ నాగప్రవీణకి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు




**ఖమ్మం, నవభూమి ఆగస్టు 23:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఫెస్ట్ఎక్స్పో 2025 వారు మమత రోడ్ నందు గల శ్రీచైతన్య సీ. బీ. ఎస్. సి. ప్రిన్సిపాల్ నాగప్రవీణను చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ను అభినందించారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో గత 10 సంవత్సరాలుగా అడ్మినిస్ట్రేషన్ లోనే పనిచేయడం వలనే ఈ అవార్డ్ లభించిందని తెలంగాణ శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటీ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యాసంస్థల్లో సిబ్బంది ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేస్తారని, ప్రిన్సిపాల్ నాగప్రవీణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ. ఎల్. యన్, శర్మ, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డీన్స్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత కొప్పుల గోవిందరావుకు పితృవియోగం

**చింతకాని, నవభూమి, ఆగస్టు 23:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లచ్చగూడెం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు తండ్రి కొప్పుల బుచ్చయ్య అనారోగ్య కారణంగా మృతి చెందాడు. ఈ నేపథ్యంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు బుచ్చయ్య భౌతికయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చయ్య మరణం తీరని లోటని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు అలవాల వెంకటనరసయ్య, కాశి బోయిన రామారావు, గార్లపాటి రమేష్, పెరిక నాగేశ్వరరావు, ఇంటి ప్రసాద్, తూము నరసింహారావు, చిట్టూరి నరేష్ మంద శివకృష్ణ, చావా అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

### ■ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి, మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు, మాజీ సర్పంచ్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరిభవన్‌లో సురవరంకు ఘన నివాళి



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపతానికి పూలమాలలువేసి నివాళులర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు, గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్ధత, నిరాడంబర జీవినశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుంటే మట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు

### ■ జేసీబీ ట్రాక్టర్ యజమానులకు తహసీల్దార్ హెచ్చరిక





**జూలూరుపాడు, ఆగస్ట్ 23 (నవభూమి ప్రతినిధి):** -జూలురుపాడు మండలం సహజ సంపదకు నిలయం. ముఖ్యంగా మట్టి,రాయి అధికంగా కలిగిన గుట్టల సమాహారం అక్రమార్కులకు వరంగా మారింది. ప్రస్తుతం నిర్మాణ రంగ ఊపందుకోవడంతో మట్టి బంగారంగా మారిపోయింది. దీనితో అక్రమార్కుల కన్ను మట్టి పై పడింది.అధికారుల కళ్ళు గప్పి అనుమతులు లేకుండా అర్ధరాత్రి వేళ యంత్రాల సహాయంతో దొంగతనంగా మట్టి తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. పట్టుబడితే జరిమాన చెల్లించి తిరిగి అదను కోసం చూస్తూ మట్టి దందా కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మండలంలో 600 పై ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసింది.దీంతో మట్టికి డిమాండ్ పెరగడంతో అక్రమార్కులు అడ్డ దారుల్లో తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు.ఒక్కో పర్యాయం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అధికారుల అనుమతి అంటూ వేరే ప్రాంతాలకు మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వ్యవసాయ మార్కెట్ కోసం కేటాయించిన గుట్టలను,సీతారామ ప్రాజెక్ట్ మట్టిని గుట్టుగా తరలిస్తున్నారు. అక్రమార్కుల ఆగడాల పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా పత్రికలలో వార్తలు రావడంతో రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం శనివారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ జిల్లా భూ గర్భ గనుల శాఖ సహాయ డైరెక్టర్ దినేష్ తో కలిసి క్షేత్ర స్థాయిలో మట్టి తవ్వుతున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి తో కలసి మండల పరిధిలోని జే సి బి,ఎక్సకేవేటర్, ట్రాక్టర్ లు కలిగిన యజమానులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరపవద్దని అది చట్ట రీత్యా నేరమని పట్టుబడితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిర్ధావర్ ఆదినారాయణ, వాహన యజమానులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరనిలోటు

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీామ్ ఖురేషి



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపీ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీామ్ ఖురేషి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రీయాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీ గా ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు డాక్టర్ నయీామ్ ఖురేషి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత కొప్పుల బుచ్చయ్య మరణం తీరని లోటు

## డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్



**చింతకాని, నవభూమి, ఆగస్టు 23:** కాంగ్రెస్ పార్టీ కిసాన్సేల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు తండ్రి కొప్పుల బుచ్చయ్య మరణం తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చయ్య భౌతికయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు తన తండ్రిని కోల్పోవడం బాధాకరమన్నారు. గోవిందరావు కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లు అంబటి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మాజీ జెడ్పిటిసి కూరపాటి తీరీష, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్కే, మండల నాయకులు కూరపాటి కిషోర్, ఓర్సు వీరభద్రం, మడుపల్లి భాస్కర్ కన్నెబోయిన గోపి, బందెల నాగార్జున, నూతలపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాల్ రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు లు తేలుకుంట్ల శ్రీనివాసరావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు హాజరై నివాళులర్పించారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:** (నవభూమి ప్రతినిధి)రావినారాయణ రెడ్డి నగర్ ఫేస్ టు లో డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుఎంఎల్ఎల్ బీ బామ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చర్చ్ పాస్టర్ జె లోకా ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మెడి స్టార్ హాస్పిటల్ వారి మెగా మెడికల్ క్యాంపు జరిగింది. వారితోపాటు చర్చి సంఘ పెద్దలు జోబు దాస్ చర్లెస్ సురేంద్ర ఇమునయల్ వినోద్ మరియు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు లక్కోజి మురళీకృష్ణ శ్రీ విశ్వకర్మసలహాదారులుసోమేశ్వరరావు అధ్యక్షులు భాస్కర్ శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు జోగారావు బుల్లెట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులర్పించిన ఖయ్యూం, బరిగెల భూపేష్

**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని సిపిఐ శేషగిరి భవన్ నందు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్ రెడ్డి(83)కి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ అనుబంధ యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురవరం 1942 మార్చి 25 న మహబూబ్నగర్ జిల్లా గండవపల్లి గ్రామం నందు జన్మించడం జరిగిందని విద్యార్థి ఉద్యమ నాయకుడిగా విభజన ఉద్యమ నేతగా సిపిఐ లో ముఖ్య నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో 1998 నుండి 2004 వరకు రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాసేవ చేయడం జరిగిందని. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ కార్యదర్శిగా రెండుసార్లు పార్టీకి సేవలు అందించారన్నారు. 2012 నుండి 2018 వరకు సిపిఐ జాతీయ ప్రధాన




కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, జావిద్, రసూల్, రణధీర్, కృష్ణ, నాయకులు బబ్లు, రవి, నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

## ■ ఐయల్‌పిఏ జిల్లా కన్వీనర్ గోపి కృష్ణ

**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఎన్రోల్ అయిన న్యాయవాదులు అందరికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ జిల్లా కార్యాలయం లో అడ్వకేట్ యర్రపాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన క్రియాశీలక సభ్యులు సమావేశంలో గోపి కృష్ణ మాట్లాడుతూ న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న హెల్త్ కార్డులు 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం లేదని, తద్వారా గత ఆరు సంవత్సరాలుగా కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోరవ తీస్కోని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయలని గోపి కృష్ణ డిమాండ్ చేశారు. ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో న్యాయవాదుల అభివృద్ధి కోసం, అందరు న్యాయవాదులకు అన్ని రంగాల్లో సమాన హక్కులు రావడం కోసం పని చేస్తుందని తెలియ చేశారు. పూలే, అంబేద్కర్, ఆశయాలను ముందుకు




తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఐ.యల్.పి.ఏ లో యువ న్యాయవాదులు చేరి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్టుల్లో ఈ వారం లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్. పి.ఏ భాధ్యులు అడ్వకేట్స్ యర్రపాటి కృష్ణ, అంబటి రమేష్, డి.సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, యస్. భానుప్రియ, మారపాక రమేష్, కాకాటి నీలివేణి, నందిని, అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, బేబి షామిలి, తదితరులు పాల్గొన్నారు.

# కంది పప్పు ఉత్పత్తి కేంద్రం యూనిట్ సందర్శన

## ■ ఐటీడీఏ, ఐటిసి అధికారులు



**భద్రాచలం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** గిరిజన మహిళలు స్వశక్తితో చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించు కోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, వారు తయారు చేస్తున్న కందిపప్పు బ్రాండింగ్ మరియు డిజైనింగ్ చేసి మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించి ఆర్థికంగా లాభాల బాటలో నడిచే విధంగా కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం నాడు అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో నెలకొల్పిన సమ్మక్క సారక్క మహిళ కందిపప్పు ఉత్పత్తి కేంద్రమును యూనిట్ ను ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ ఐటీసీ సంస్థ అధికారులు సందర్శించి మహిళలు తయారు చేస్తున్న కందిపప్పును పరిశీలించారు. కందిపప్పు ఉత్పత్తి కేంద్రం యొక్క వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన మహిళలు 05 గురు రూ.13.37 లక్షల సబ్సిడీతో రూ.22.29 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన కందిపప్పు ఉత్పత్తి కేంద్రం యూనిట్ ను గిరిజన మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని



అన్నారు. వారు తయారు చేస్తున్న కందిపప్పును పాలిష్ లేకుండా మరియు పాలిష్ తో ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి మరియు ప్రజలు ఆకర్షించే విధంగా ప్యాకింగ్ మరియు డిజైనింగ్ బ్రాండింగ్ రూపొందించి మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా ఐటీసీ వారి సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. గిరిజన మహిళలు తయారుచేసిన కందిపప్పును చక్కటి డిజైనింగ్ ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యం మహిళల సహకారంతో మరియు ఐటీసీ వారి చేయూతతో చక్కటి డిజైనింగ్ తో రూపొందిస్తామని, మహిళలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. ప్రజల యొక్క డిమాండ్ ను బట్టి పాలిష్ లేక అని పాలిష్ లేకుండా కందిపప్పును మీ గ్రామంలోని పక్క మండలాలలోని గ్రామాలలోని కిరాణా షాప్ లు, సంతలు మరియు ఇంటింటికి తిరిగి అమ్మకాలు జరుపుకోవాలని, ముడి సరుకులు నాణ్యతతో కూడినవి కొనుగోలు చేసి, స్వచ్ఛమైన కందిపప్పును అమ్మకాలు జరిపి పరిశ్రమలు లాభాల బాటలో నడిపించుకునే విధంగా మహిళలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సంస్థ మేనేజర్ చెంగల్ రావు, డిజైనింగ్ ప్యాకింగ్ కోఆర్డినేటర్ బేగ్, రామ్ కుమార్ యూనిట్ మహిళలు ఇర్పా సావిత్రి, స్వప్న, జ్యోతి, సుహాసిని, సోయం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

### కల్లూరు సబ్ కలెక్టర్‌కు వినతి





**కల్లూరు, నవభూమి, ఆగస్టు 23:** కల్లూరులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కొల్లి అశోక్ చౌదరి శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎ ఐ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారని, అధికారుల ప్రోద్బలంతోనే నిర్మించారని ఆరోపించారు. ఈ విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా కల్లూరులో జి ప్లస్ టు వరకే అనుమతులు ఉన్నాయని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నిబంధన ఉల్లంఘించి కట్టడాలు చేపట్టిన వారిపై, చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సురేందర్ పార్థివ దేహానికి ఎమ్మెల్యే కనకయ్య నివాళి



**గార్ల, నవభూమి, ఆగస్టు 23:** గార్ల మండలం తిర్లాపురం గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మత్స్య కార్మిక సంఘం మండల మాజీ అధ్యక్షుడు బాదం సురేందర్ పార్థీవ దేహానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య శనివారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేందర్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మహబూబాబాద్ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల మాజీ జడ్పీ టీ సి జాటోతు ఝాన్సీ లక్ష్మి, నాయకులు కట్ట శ్రీనివాస్, బానోతు హాతీరాం, షేక్ యాకుబ్ పాష, కిషన్, నర్సయ్య, కోల కుమార్ గౌడ్, మహ్మద్ మోయిన్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్‌లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మండప నిర్మాణాన్ని గతంలో రూ. 42 లక్షలతో చేపట్టారు.ఇటీవల మరో రూ. 85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి.ఈకార్యక్రమంలో డిఈ వేనల్లాగౌడ్,ఏఈ రాజ్ కుమార్ సాయిలు,ప్రేమ్,అఫ్గల్ పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### ■ కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక,విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, డిపిఓ చంద్రమౌళి, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### ■ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
### ■ నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు. శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం, టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



**గార్ల, నవభూమి, ఆగస్టు 23:** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న అన్నారు. పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం సి.పి.ఐ.ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యుడుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్ లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కొరకు తుది శ్వాస పోరాటం సాగించారన్నారు. సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతుల నరసింహారావు, ధూపాటి జనార్ధన్,లావుడ్య భీముడు,గుగులోత్ సక్కు,పొన్నం సదారంజన్,దొడ్డ రాంబాబు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలని గార్లలో బిజెపి ఆందోళన




**గార్ల, నవభూమి, ఆగస్టు 23:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయడం లో వివక్షత వీడాలని బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు గార్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం తో పాటు స్థానిక నెహ్రూ సెంటర్ లో రాస్తా రోకో నిర్వహించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణం చేయడం తో పాటు గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శారద కు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుక విమల్ కుమార్ జైన్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు శివ కృష్ణ, అజ్మీరా రాము, తదితరులు పాల్గొన్నారు.

## యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులకు అన్నదానం

**భద్రాచలం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలోని రామాలయం పరిసరాల్లో గల సుమారు 20 మంది యాచకులకు యశోద ఫౌండేషన్ నిర్వాహకులు కొమ్మ గురి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యాచకులకు భోజన ప్యాకెట్లను అందించారు. మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, శ్రీనివాస వాల్మీకి సహకారంతో అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, రాయల రాము, మారం ఈశ్వర్ రెడ్డి, అప్పన్నదాస్ బాబు, కె. నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు ఇవ్వాలి: బీజేపీ

**జూలూరుపాడు, ఆగస్ట్ 23 (నవభూమి ప్రతినిధి):** –అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేయాలని బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నదని కాని కాంగ్రెస్ పార్టీ పక్షపాతంతో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇవ్వటం దారుణమని వ్యాఖ్యానించారు. సీతారామ నీళ్ళ కోసం భూములు త్యాగం చేసిన స్థానిక రైతులకు సాగు నీరు ఇవ్వకుండ నాగార్జున సాగర్ నీటి స్థిరీకరణకు ప్రాధాన్యత ఇవ్వటం అన్యామని తక్షణమే కాలువలు నిర్మించి మండలంలోని చెరువులు నింపాలని కోరారు. పార్టీ శ్రేణులతో కలసి కొమరం భీం విగ్రహం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో బి జె పి రాష్ట్ర నాయకులు అన్నవరపు



సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,మండల అధ్యక్షుడు భూక్య రమేష్,నున్న రమేష్,సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,నిమ్మటూరి రామారావు,ధరావత్ బాలకిషన్,భూక్య రాంబాబు, చరణ్,రవి తది తరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న రథం గుట్ట అందాలు





**మణుగూరు ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలంలోని రథం గుట్ట పరిసరాలు నిజంగా ఒక ఎత్తైన కొండలు, అడవి జీవవైవిధ్యం, చిన్న జలప్రవాహాలు ఇక్కడి ప్రత్యేక ఆకర్షణ. పర్యాటకులు చేరడానికి మార్గాలు, సౌకర్యాలు పరిమితంగా ఉన్నప్పటికీ, ప్రకృతి అందాలు మరియు సాహసోపేత అనుభూతి కోసం ఇది సరియైన ప్రాంతం అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది జిప్‌లైన్ అడ్వెంచర్ ప్రతినిధులతో కలిసి రథం గుట్ట పరిసరాలను సందర్శించారు. వారు భౌగోళిక పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిస్థితులు పరిశీలించి కోసం ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌లో జిప్‌లైన్, జిప్ బైక్, గ్లాస్ బ్రిడ్జ్, రాకెట్ ఈజెక్షన్ వంటి ఉన్నాయి. ఇవన్నీ ఆధునిక సాంకేతిక పరికరాలు, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ అమలు చేయబడతాయి. ప్రతి పర్యావరణ నష్టాన్ని తగ్గిస్తూ విధానంలో రూపకల్పన. ఈ ప్రాజెక్ట్ స్థానికులకు ఉపాధి అవకాశాలు ఇస్తుంది. వంటి ఉద్యోగాలు ఏర్పడతాయి. అలాగే స్థానిక హస్తకళా, చిన్న పరిశ్రమలకు కూడా పెరుగుతాయి. పర్యాటకుల కోసం కూడా ఏర్పాటు చేయబడతాయి. ప్రణాళికలో ముఖ్యమైన ఆలోచన ఏమిటంటే, రహదారులు, ట్రెయిల్‌లు, పర్యాటకుల సౌకర్యానికి అనుగుణంగా ఏర్పాటు చేయడం. ప్రకృతికి హాని చేయకుండా, భద్రతతో అమలు చేయడం. ప్రాజెక్ట్ ద్వారా రథం గుట్టను ప్రాంతీయ, రాష్ట్రీయ, దేశీయ పర్యాటకులకు పరిచయం చేయడం. వృక్షాలను కాపాడడం, కాలుష్య నియంత్రణ, వంటి విషయాలు ఈ ప్రాజెక్ట్ ద్వారా రథం గుట్ట పరిసరాలు ప్రకృతి అందాలు, ఆధునిక అడ్వెంచర్ స్పోర్ట్స్ మేళవింపు వల్ల ప్రత్యేక ఆకర్షణగా మారుతుంది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతు, పర్యాటకులకు సాహసోపేతమైన అనుభూతి, మండలానికి కొత్త టూరిజం హబ్ గా గుర్తింపు ఇస్తుందని అన్నారు.

## జై గణేష్ భక్తి సమితి జిల్లా బాధ్యులు రాయల వీరన్న ఆధ్వర్యంలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయి కుమార్‌కు ఘనసత్కారం

**కామేపల్లి, నవభూమి,ఆగష్టు 23 :** కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయి కుమార్ ను శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జై గణేష్ భక్తి సమితి జిల్లా బాధ్యులు,వైస్ ప్రెసిడెంట్ రాయల వీరన్న ఆధ్వర్యంలో ఆర్గనైజర్ దేవేండ్ల కోటేశ్వరరావు,మాజీ వార్డ్ మెంబర్ యు.రాము,యూత్ బాధ్యులు జి.నరసింహారావు డి.పవన్ తదితరులు శాంతి కమిటీ సమావేశం అనంతరం మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వినాయక నిమజ్జనంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అంతరించిపోతున్న భారత జాతీయ కళ లైన కొమ్ము నృత్యం,కోలాటం,బోనాలు భజన సంకీర్తనలు,ఆది వాసుల నృత్యాలు,గిరిజన నృత్యాలు,సనాతన ధర్మానికి సంబంధించిన కళాకృతులు ను ప్రోత్సహించి వినాయక మండపాలలో ప్రదర్శించి అంతరించిపోతున్న జీవ కలలను ఆదరించి వారి జీవనోపాధికి ఇతోధికంగా సహకరించాలని వీరన్న కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి మండపాలలో అన్నదానాలు,పాఠశాలల్లో పేద విద్యార్థుల చదువుకు కావలసిన పుస్తకాలు,నోట్ బుక్స్ కమిటీ సభ్యులు ఇచ్చి వారి భవిష్యత్తుకు తోడ్పడవ లసిందిగా కోరారు. సర్వమత పెద్దలకు భారతీయ సౌరభత్వం,సోదర భావం, మత సామరస్యంను వివరించడం జరిగింది. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్యారం బోర్డ్, చెస్,వాలీబాల్,క్రికెట్, భారతీయ జాతీయ క్రీడ కబడ్డి తదితర ఆటలు ఆడి ఆరోగ్యాన్ని ఆయుష్షును పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. మండలం లో శాంతి కార్యకలాపాలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా




తీసుకోబడతాయని సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న,బీసీ కాలనీ వడ్డెర కుల ప్రతినిధి,యూత్ నాయకులు గుంజి నరసింహారావు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దేవుళ్ళ కోటేశ్వరరావు,డి. పవన్, కామేపల్లి కి చెందిన మొండ్రు పుల్లయ్య గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ నోడల్ అధికారిగా రాజ్‌కుమార్



**గార్ల, నవభూమి, ఆగస్టు 23:** జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలు తీరుపై పరిశీలన జరిపే నోడల్ అధికారిగా గార్ల మండలం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్ ను నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వుల ప్రతులను స్థానిక విలేఖరులకు అందించారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని గార్ల, బయ్యారం,ముల్కనూరు, గంగారం, కొత్తగూడ, గూడూరు, కోమట్లగూడెం,తీగలవేణి ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహణ జరుగుతున్న వైద్య, ఆరోగ్య సేవలను పర్యవేక్షణ జరపన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు, నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు వివరించనున్నారు. రాజ్ కుమార్ జాదవ్ నియామకం పట్ల పలువురు వైద్య ఆరోగ్యశాఖాధికారులు, మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ ఘన నివాళి



**జూలూరుపాడు, ఆగస్ట్ 23 (నవభూమి ప్రతినిధి):**–సి పి ఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం దివంగత జాతీయ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాప సూచకంగా ఘన నివాళి అర్పించారు. మండల సమితి కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీ కి జాతీయ స్థాయిలో నాయకత్వం వహించిన సురవరం పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విశేష కృషి చేశారని ఆయన మరణం కమ్యునిస్టు ఉద్యమానికి సి పి ఐ పార్టీ కి తీరని నష్టమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, గార్ల పాటి వీరభద్రం,చాంద్ పాషా,అనుమల అశోక్ కొండ వీరయ్య,నిమ్మ టూరి లచ్చయ్య,పత్తిపాటి మహేష్,పానుగంటి మహేష్,పసుపులేటి పవన్ తుమ్మ వెంకటేశ్వర్లు,లక్ష్మణ్, సురేష్, సి పి ఎం నాయకులు బొల్లు ల క్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యునిగా చంద్ర నరేంద్ర ఎన్నిక



**జూలురుపాడు, ఆగస్ట్ 23 (నవభూమి ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కమిటి కార్య వర్గ సభ్యునిగా మండలానికి చెందిన చంద్ర నరేంద్ర కుమార్ ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరిగిన సిపిఐ పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలలో ఈమేరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ప్రస్తుతం భద్రాద్రి జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా, ఆ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా కొనసాగుతూ నేడు ఈ పదవికి ఎన్నికయ్యారు. ఆయన విద్యార్థి ఉద్యమాల నుంచి అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయికి ఎదిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకముంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాబీర్ పాషా కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఇచ్చిన కార్య క్రమాలను అమలుచేస్తామని ప్రజా గొంతుకై కొట్లాడతానని తెలిపారు. చంద్ర ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## మూడోసారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా సయ్యద్ సలీం

**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 23 నవభూమి:**–మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో అశ్వరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం మూడోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతోకాలంగా ప్రజలతో మమేకమై ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, భూ పోరాటాలకు పురిటి గడ్డ అయిన సిపిఐ అశ్వారావుపేట లో పార్టీని ముందుండి నడిపిస్తూ, సుమారు 1000 మంది పేద బడుగు బలహీన వర్గాల ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి నివాసాలను ఏర్పాటు చేయడానికి కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న కామ్రేడ్ సయ్యద్ సలీం కు సిపిఐ రాష్ట్ర సమితిలో మూడోసారి చోటు దక్కటంతో సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సయ్యద్ సలీం మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై ప్రజల కోసం పోరాటం చేస్తూ పదవులకు అతీతంగా సిపిఐ పార్టీలో ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నామని. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని వీడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామని అన్నారు.రానున్న భవిష్యత్తులో కూడా అశ్వరావుపేట నియోజకవర్గం లో అదేవిధంగా రాష్ట్రంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెండోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ కునంనేని సాంబశివరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సమితిలో ఎన్నికైన వివిధ జిల్లాల కామ్రేడ్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు.



## పారిశుధ్య నిర్వహణ పనులు ప్రభుత్వం వేగవంతం చెయ్యాలి

■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



**ములకలపల్లి ఆగస్టు 23 నవభూమి:** పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని ములకలపల్లి మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవో కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ విన్నవించారు. మండలంలో పారిశుధ్య పనులు సత్వరం చేసి, డెంగ్యూ, మలేరియా, అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో పారిశు ధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ములకలపల్లి మండల పరిషత్ అధికారి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి మురికి కాలువలు, రోడ్ల మరమ్మతులు, పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల వ్యాప్తంగా పారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ములకలపల్లి మండల వ్యాప్తంగా జనాభా పెరుగుదల దృష్ట కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లో పారిశుధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు. ములకలపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా,వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిదంగా గ్రామ పంచాయతీ కార్మికులు, మరియు పంచాయతీ కార్యదర్శుల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, మండల నాయకులు నకిరకంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, బండారు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు

**మణుగూరు ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:**–సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) పి పి కె వెంకటేశ్వర్లు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ తో కలిసి శనివారం నాడు మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత పగిడేరు సింగరేణి జియో థర్మల్ విద్యుత్ ప్లాంట్ సందర్శించారు. ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం 20 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్య పెంపుకు అవకాశాలు పరిశీలించాలని సంబంధిత అధికారులతో సమాలోచనలు జరిపారు. అనంతరం పీ కే ఓసి 4 సందర్శించారు వర్షాల కారణంగా ఉపరితల గనుల లోకి చేరిన వర్షపు నీటిని వీలైనంత త్వరగా నీటి పంపులతో బయటకు ఎత్తి పోయాలని బొగ్గు ఉత్పత్తి ఆటంకాలు అవాంతరాలు నివారించాలని యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి చేయాలని పని గంటలు పూర్తిస్థాయి సద్వినియోగపరచుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏరియా అధికారులతో కలిసి మణుగూరు ఓసి నీ కూడా సందర్శించారు బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగుచర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ , కనకయ్య, శ్రీనివాస్, బి శ్రీనివాస చారి, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ అధికారి మణుగూరు ఓసి భాస్కర్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, మణుగూరు ఏరియా ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ మణుగూరు ఓసి ఏం. రమేష్ బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి దొంగిలించి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు







**ఖమ్మం, క్రైం, నవభూమి, ఆగష్టు 23:** రఘు నాథ పాలెం మండలం, అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న వీరిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. వారి వద్ద నుండి 100 కేజీల రాగి, రూ.20,000 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సాబీర్ పాషకు శుభాకాంక్షలు తెలిపిన యూసుఫ్



**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి,ప్రజా నాయకులు జిల్లా పార్టీని చాకచక్యంగా నడిపిస్తూ పార్టీ ప్రజాసంఘాల నాయకుల కార్యకర్తల మన్ననలు పొందుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎస్ కే సాబీర్ పాషాకు సిపిఐ 3 టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్న సాబీర్ పాషా రాష్ట్ర నాలుగవ మహాసభల్లో మూడవసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఇంకా పేద ప్రజల పక్షాన నిలిచి సమరశీల పోరాటాలు కొనసాగిస్తూ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని యూసుఫ్ ఆకాంక్షించారు.

# రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యుల సమావేశం

- రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు చేయూతనివ్వాలి
- అకోజు సునీల్ కుమార్



**భద్రాచలం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలో ఈరోజు రావులపల్లి బ్లడ్ డోనర్స్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు చేయూతనివ్వడం కోసం రక్తం అందక ఎందరో ఇబ్బందులు పడుతున్నారని, ఆ ఇబ్బందులు గమనించి గత ఆరు సంవత్సరాల క్రితం ప్రజా నాయకుడు అమరజీవి రావులపల్లి నాగభూషణం పేరుతో రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ స్థాపించామని, నాటి నుండి నేటి వరకు అనేకమంది రోగులకు పేదలకు అవసరమైన ప్రతిసారి రక్తాన్ని అందించామని, బ్లడ్ క్యాంపులు నిర్వహించామని, అదేవిధంగా గోదావరి వరదల సహాయం అందించామని అనేక స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ముందుకు పోతున్న క్లబ్ ను ప్రజలందరి అభిమానాలతో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. కావున యువకులు, విద్యావంతులు రక్తదాన%శీ% పై అవగాహన పెంచుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తం అందించి రక్తదాతగా నిలవాలని కోరారు. రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నూతన ఆర్గనైజర్ గా నానిపల్లి ప్రమోద్ శనివారం జరిగిన సమావేశంలో రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నూతన ఆర్గనైజర్ గా నానిపల్లి ప్రమోద్ ను నియమించినట్లు ఆకోజు సునీల్ కుమార్ తెలియజేశారు. అనంతరం బ్లడ్ ఆర్గనైజర్ నానిపల్లి ప్రమోద్ కు నూతన ఫోన్ ను అందజేశారు. రక్తహీనతో బాధపడుతున్న రక్తం అవసరం ఉంది అనుకున్న ప్రజలు రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నెంబర్. 9100137630 సంప్రదించాలని కోరారు.. ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు చిట్టిమల్లు అనిల్ కుమార్, ఇమంది నాగేశ్వరరావు, బద్ది బాబి, నోముల రామిరెడ్డి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామం నుంచి మహానగరం వరకు



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 23 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమి కోన్నంత పాఠశాలలో విద్యబ్యాసం చేస్తున్న నాలుగో తరగతి విద్యార్థిని సమాజం గర్వించగల స్థాయికి ఓ మెట్టును అధిగమించారని అనటానికి నేడు ప్రతిరూపం అయింది ఓరుగంటి తరుణశ్రీ. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల ఎంఈఓ, స్థానిక శాసనసభ్యులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థినిని, తల్లిదండ్రులను అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయి శిఖరాలకు చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తరుణశ్రీ ఉన్నత శిఖరాలకు చేరటానికి, తనదైన శైలిలో శిక్షణ ఇచ్చి పాపను చదువులమ్మ తల్లిగా నిలబెట్టిన. ప్రధాన ఉపాధ్యాయులు బి.లక్ష్మణ్ కి గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు, అందరికీ కూడా పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జారే ఆది నారాయణ, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, తల్లిదండ్రులు, ఓరుగంటి హుస్సేన్, ఓరుగంటి పద్మ, ఉపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అబ్బుగూడెం ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు డి.రమేష్, ఎం బాలు, జి రామ్మోహన్, ఎం సుభద్ర, లంకా రాము తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానంపై ఉద్యమాలను నిర్మించాలి




**టేకులపల్లి ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** పి డి ఎస్ యు టేకులపల్లి మండల మహాసభ శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. సభలో జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థపై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని అన్నారు. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎ.లోకేష్, బి. ప్రశాంత్, రాజేశ్వరి, ఉష, దీపిక, సాయి కిరణ్, ఎం.ఉపేందర్, తిలక్, ఆనంద్ పాల్గొన్నారు.

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు23:** జమలా పురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ సమీపంలోని వెంకటేశ్వర అన్నదాన సేవా సమితిఆధ్వర్యంలోశనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు దాతలవితరణతో అన్న దానం చేశారు.దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణ రెడ్డి తెలిపారు.శనివారంఆలయానికి వచ్చిన భక్తులకుజమలాపురంగ్రామానికి చెందిన తుళ్ళూరు సీతారామయ్య-పద్మావతి దంపతుల కుమారులు శ్రీనివాస్-పాల్గుణ దంపతులు,రవి-సౌజన్య దంపతులు, సురేష్-శిరీష దంపతుల వితరణతో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేయటం వల్ల వే%శీ%కటేశ్వరస్వామి ఆశీస్సులు వారి కుటుంబాలపై వుంటాయని సేవా సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి,అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజా లక్ష్మి,ఉపాధ్య క్షులు యిమ్మిడి ఈశ్వర్చంద్ర విద్యసాగర్, సహాయ కార్యదర్శి చింతాకిషోర్,కోశాధి కారి వీరమాచనేనివెంకటకృష్ణ,కాకుమాను లీలాకృష్ణ,మాజీఈవో అల్లూరి విష్ణుమూర్తి ,శ్రీ వేంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో రోడ్డెక్కిన రైతులు



**కారేపల్లి, నవభూమి , ఆగష్టు 23:** యూరియా కట్ట కోసం రైతుకు తిప్పలు తప్పటం లేదు. రెండు రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నా రాక పోవటంతో రైతుకు కోపం కట్టలు తెంచుకుంది. తమకు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కారేపల్లిలో రైతులు శనివారం రోడెక్కారు. కొమరం భీం సెంటర్‌లో రోడ్డుపై రైతులు భైటాయించి అందోళనకు దిగారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పంధించి కారేపల్లి సోసైటీకి యూరియా రప్పించాలని డిమాండ్ చేశారు. రైతులు అందోళన చేస్తున్నవిషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర యూరియా కొరత లేకుండా చూడాలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బ్కెరు గోపీ రైతులతో మాట్లాడి వారిని సముదాయించారు. అందోళన వద్దకు మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్ చేరుకోని రైతులతో మాట్లాడారు. యూరియా కోసం ఉన్నతాధికారులతో మాట్లాడారు. 15 టన్నుల యూరియా ఆదివారం కారేపల్లి సోసైటీకి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏవో రైతులకు తెలిపారు. దానిని ఆదివారమే పంపిణి చేపట్టుతామని రైతులకు ఏవో హామీ ఇవ్వటంతో వారు శాంతించారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**ఖమ్మం, నవభూమి, ఆగష్టు 23:** నగరంలోనీ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ శనివారం తెలిపారు.. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 25 ఆగస్టు న ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడు 'కేయూ కేహెచ్ ఎస్ఎఫ్' ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని ఎంబీఏ కోర్సులో సీటు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863, 9391 432797 నంబర్లను సంప్రదించాలాన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అశ్వరావుపేటలో

## అతిథి అధ్యాపకుల నియామకం కొరకు

## దరఖాస్తుల స్వీకరణ



**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 23 నవభూమి:** -అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేసేందుకుగాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా ఎన్ గోపి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల కమిషనర్ ఆదేశాలు మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న తెలుగు (01), ఇంగ్లీష్(01), ఎకానామిక్స్(01), హిస్టరీ (01)విభాగాలలో అతిథి అధ్యాపకుల నియామకాలు 29-08-2025న ఉదయం 10 గంటల నుంచి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ కళాశాల కొత్తగూడెం ప్రాంగణంలో ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించబడునని తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ / ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు ఉండాలని అన్నారు. నెట్ / సెట్ / పిహెచ్ డి కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 25,26,28 తేదీలలో సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జతచేసిన సర్టిఫికెట్స్ అప్లికేషన్ ను జే వి ఆర్ ప్రభుత్వ కళాశాల సత్తుపల్లి నందు సమర్పించగలరని తెలిపారు .

# గోవింద్రాల బంజర ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నో బ్యాగ్ డే

- ■ వినూత్నంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్
- ■ హెచ్‌ఎం లింగా నాయక్

**కామేపల్లి,నవభూమి, ఆగష్టు 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాలుగో శనివారం సందర్భంగా నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని కామేపల్లి మండలం గోవింద్రాల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు స్పెల్ బి, పేపర్ల మీద బొమ్మలను గీయడం,బంకమట్టితో వివిధ రకాల బొమ్మలను తయారు చేయడం జరిగింది.వినూత్నం గా విద్యార్థిని విద్యార్థులను అందరినీ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి వివిధ రకాల పంటల గురించి వివరిస్తూ అక్కడ పని చేసే రైతులకు పలు రకాల ప్రశ్నలను విద్యార్థిని విద్యార్థులు సంధించగా వాటికి రైతులు సమాధానాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యా యులు జంగం సత్యం,ప్రాథ మిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లింగా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు సత్యం, వీరన్న,నాగేశ్వరరావు ఉన్నత పాఠశాల



ఉపాధ్యా యులు నాగయ్య,రాములు, వేణు,లక్పతి,మోహన్ రావు, రాజేశ్వరి, పిడి ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు. కాగా నో బ్యాగ్ డే లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులను సముదాయ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సత్యం అభినందించారు.

# టేకుల తండా జిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

- ■ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం
- ■ నో బ్యాగ్ డే కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం

**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 23 :** కామేపల్లి మండలం జిపిఎస్ టేకుల తండా పాఠశాలను ఎంఈఓ జీ. వెంకట్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రతి నెల నాలుగోవ శనివారం పాఠశాలలో నిర్వహిస్తున్న నో బ్యాగ్ డే కార్యక్రమం ను పరిశీలించారు.ఉపాధ్యాయులు,విద్యార్థులకు సూచనలు చేశారు.మధ్యాహ్న భోజనం మెనూ,వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలుపై ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన వర్కర్ కు మెనూ సుచి శుభ్రత పాటించే పద్ధతులను గురించి కూడా సూచనలు చేశారు.బియ్యం స్టాకు,ఇష్యూ రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీ. వీరన్న,ఉపాధ్యాయులు



రాజా నాయక్,కిషన్ నాయక్,సి ఆర్ పిలు మోహన్,సక్రాం,నవిత తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వరుని సేవలో మధిర సివిల్ కోర్టు జడ్జి

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు23 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లు శనివారం ముత్యాల కవచఅలంకారరూపంతోభక్తులకు దర్శన మిచ్చారు.ప్రధానఅర్చకులు శ్రీనివాసశర్మ, అర్చకులు రాజీవ్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగాభి షేకం నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. మధిరసివిల్ కోర్టుజడ్జి,జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వేముల దీప్తి శనివారం స్వామివారిని దర్శించుకున్నారు.ప్రధానా ర్చకులు ఉప్పలశ్రీనివాస్ శర్మఆధ్వర్యంలో అర్చకులు దేవాలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి స్వామి వారి ధ్వజస్తంభం వద్ద,శ్రీవారిపాదముల వద్ద, ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రములు,తీర్థప్రసాదాలు అందజేసి మహామండపంలో వేద ఆశ్వీర వచనంచేశారు.నిత్యకళ్యాణంలోభాగంగా స్వామివారికి,అమ్మవార్లకుకంకణాలధారణ,మాంగల్యధారణ,తలంబ్రాల వేడుక, కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులుస్వామివారి,అమ్మ వారి ఆలయాలతో పాటుగా వినాయకుని, ఆంజనేయస్వామి,శివాలయం,అయ్యప్ప స్వామి ఆలయాలనుదర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తు లకు అన్నప్రసాద వితరణ



చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్ మోహన రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,ఉపప్రధానఅర్చకులుమురళిమోహన్ శర్మ,ముఖ్య అర్చకులు ఎం వెంకటరమణ, రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది,భక్తులు,కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సహస్ర హత్య కేసులో నిరసన.. జాతీయ రహదారిపై ధర్నా

**కూకట్‌పల్లి , నవభూమి ప్రతినిధి, ఆగష్టు 23 :** 12 ఏళ్ల సహస్ర హత్య కేసులో విచారణలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శుక్రవారం ముంబై జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. కూకట్పల్లి పరిసర ప్రాంతాల్లో దీనివల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తల్లిదండ్రులు మాట్లాడుతూ, హత్యలో మైనర్ బాలుడిని అరెస్టు చేసినప్పటికీ, కేసును తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నిజమైన నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసనకారులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో ఎర్రగడ్డ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఘటనాస్థలికి భారీగా పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

